లేబర్ కోడ్‌లు అమలు చేయొద్దు

- అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపండి
- విఆర్ఏల వారసులకు వారసత్వ ఉద్యోగాలివ్వాలి
- ఎన్నికల హామీ మేరకు రాష్ట్రంలో కార్మిక వర్గం సమస్యలను పరిష్కరించాలి
- సిఎం రేవంత్‌రెడ్డికి సిఐటియు వినతి



సిఎం రేవంత్‌కి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు, సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కార్మికుల హక్కులను హననం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను తెలంగాణలో అమలు చేయవద్దని సిఎం రేవంత్‌రెడ్డిని సిఐటియు రాష్ట్ర కమిటీ కోరింది. లేబర్‌కోడ్‌లను అమలు చేయబోమంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో ఉద్యోగులు, సంఘటిత, అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విన్నవించింది. ఈ మేరకు సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వినతిపత్రాన్ని అందజేశారు. 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్ సవరించేందుకు జారీ చేసిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌లో పెరుగుతున్న నిత్యావసర ధరలను పరిగణనలోకి తీసుకోని విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే రాష్ట్రంలోని 1.20 కోట్ల మంది కార్మికులకు ప్రయోజనం కలుగుతుందనే విషయాన్ని సిఎంకు వివరించారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ తదితర నాన్ పర్మినెంట్ ఉద్యోగులు, కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలని కోరారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులివ్వాలని విన్నవించారు. పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచడంతో పాటు ఆరేడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని, ఎన్నికల హామీ మేరకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని విన్నవించారు. రెండో పీఆర్సీలో మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఎన్ని మ్యానిఫెస్టోలో పొందుపర్చినట్టుగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు రూ.18 వేల వేతనాన్ని ఇవ్వాలని విన్నవించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ కొత్త జిఒ జారీ చేయాలన్నారు. ఆశా వర్కర్లకు పారితోషికాలు కాకుండా ఫిక్సడ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన నిర్వహణకు అవసరమైన గ్యాస్‌ను ప్రతి పాఠశాలకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని, ఎన్నికల హామీ ప్రకారం మిడ్‌డే మీల్స్ కార్మికులకు రూ.10 వేల గౌరవ వేతనం చెల్లించాలని విన్నవించారు. ఐకెపి విఓఎలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎన్నికల హామీ మేరకు వేతనాన్ని రూ.20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

మీసేవా, కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. ఎఎన్ఎం, ఎన్‌హెచ్ఎం, ఆస్పత్రుల్లో పనిచేసే కార్మికులు, 104, 108, ఆరోగ్యశ్రీ, టిసాక్స్, ఆయుష్, వైద్య విధాన పరిషత్ విభాగాల్లో పనిచేస్తున్న వేలాది మంది సిబ్బంది సర్వీసులు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో జిఒ నెం.142ను రద్దు చేయాలని, వైద్య విధాన పరిషత్ అటానమస్ హోదాను రద్దు చేసి ఉద్యోగులకు చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలన్నారు. జిఒ నెం.317 ద్వారా వస్తున్న ఉద్యోగుల విజ్ఞప్తులను పరిష్కరించాలని, ఆరోగ్యమిత్రలకు క్యాడర్ మార్పు చేసి వేతనాలు పెంచాలని కోరారు. ఎన్‌హెచ్ఎంలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, యూనివర్సిటీల్లో నాన్ టీచింగ్ డైలీవేజ్, ఎన్ఎంఆర్, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ తదితర సిబ్బందికి రెగ్యులర్ ఉద్యోగులకు ఇస్తున్న మూల వేతనాన్ని కనీస వేతనంగా చెల్లించాలని కోరారు.

ఆర్‌టిసిని కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేసి ప్రజాతంత్ర హక్కులు కల్పించాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని విన్నవించారు. సింగరేణి కార్మికులకు సొంతిటి కల నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కోలిండియాలో మాదిరిగా ఆదాయ పన్నును సింగరేణి కార్మికులకు తిరిగి చెల్లించాలని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. కోలిండియా సిఫారసు చేసిన హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరికీ అర్హతను బట్టి జెఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్స్, సబ్ ఇంజనీర్స్, ఒఎస్‌లుగా కన్వర్షన్ ఇవ్వాలని, అన్‌మెన్డ్ కార్మికులను ఆర్టిజన్స్‌గా గుర్తించాలని కోరారు. ఈపీఎఫ్ టు జిపిఎఫ్ మొత్తం ఉద్యోగులకు అమలు చేయాలని, విద్యుత్ సంస్థలో ఉన్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయాలని కోరారు. ప్రయివేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పిఆర్‌సి, డిఎ, హెచ్ఆర్ఎ, వయోపరిమితి పెంపును అమలు చేయాలనీ, అందుకు తగిన ఉత్తర్వులు ఇవ్వాలని విన్నవించారు. భవన నిర్మాణ కార్మికులకు గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన మోటార్ సైకిల్స్, స్కూటీలు వెంటనే ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల సలహా మండలి కమిటీని కార్మిక సంఘాల నాయకులతో నియమించాలని కోరారు. బీడీ కార్మికులకు 26 రోజుల పనికల్పించి కనీస వేతనం ఇవ్వాలన్నారు. పిఎఫ్‌తో ముడి పెట్టకుండా బిడి పరిశ్రమలో పనిచేసే అన్ని కేటగిరీ కార్మికులకు జీవనభృతి రూ.4,016 చెల్లించాలని కోరారు. హమాలీలకు, రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, వారికి రూ.10లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించాలని విన్నవించారు. మహాలక్ష్మితో ఉపాధి దెబ్బతిన్న నేపథ్యంలో ప్రతినెలా ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.4,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అవసరమయ్యే వస్త్రాలను, మహిళా సంఘాలకు ఇచ్చే చీరలను తయారు చేసే బాధ్యతను చేనేత కార్మికులకు అప్పగించాలని కోరారు. వర్కర్ టూ ఓనర్ పథకాన్ని అమలు చేయాలని విన్నవించారు. పవర్‌లూమ్ కార్మికుడికి ప్రభుత్వ గ్యారంటీతో రూ.5 లక్షల పెట్టుబడి సాయం అందివ్వాలని విన్నవించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల నుండే అందులో పనిచేసే కార్మికులకు వేతనాలు, ఇపిఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని, రూ.ఐదు లక్షల బీమా పాలసీ చేయించాలని కోరారు. జిఒ నెం.81 ప్రకారం మిగిలిన 3,797 మంది విఆర్ఎ వారసులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ శాఖల ద్వారా రిపోర్టులు తెప్పించి తగు చర్యలు తీసుకొని పరిష్కరిస్తానని సిఎం హామీనిచ్చారని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచి

- మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిగా పనిచేస్తున్నదని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని మన్సూరాబాద్‌లో జరిగిన పెరిక సామాజిక తరగతి కార్తీక వనభోజనాల కార్యక్రమంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వన భోజనాలు సామాజిక తరగతుల ఐక్యతకు తోడ్పడతాయన్నారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే చేపట్టిందనీ, దీంతో సామాజిక తరగతుల జనాభా తెలుస్తున్నదన్నారు. దీనికి అనుగుణంగా ప్రభుత్వ పథకాలు, ఆయా వృత్తుల అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ఇంత ప్రాముఖ్యత కలిగిన ఆ సర్వేలో కుల పెద్దలు పాల్గొనాలనీ, సర్వే చేసే వారికి సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడగానే పెరిక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. రూ. 50 కోట్ల నిధులు కేటాయించామన్నారు. యువత ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకునేందుకు దోహద పడుతుందని తెలిపారు.కుల గణన చేసుకోవటం మూలంగా ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరం అభివృద్ధి చెందేందుకు ఉపయోగపడుతున్నదని చెప్పారు. ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ పెరిక కుల కార్పోరేషన్ సాధన సమితి కోరిక మేరకు పెరిక కులానికి కార్పోరేషన్ ఏర్పాటు చేసి, రూ.50 కోట్లు కేటాయించిన ఘన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ అంశం లో అత్యంత ముఖ్య పాత్ర పోషించిన ఆనాటి బిసి డిక్లరేషన్ కమిటీ చైర్మన్, ప్రస్తుత బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితమేనన్నారు. ఆయనతో పాటు ఇందుకు కృషి చేసిన టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కుల పెద్దలు పాల్గొన్నారు.

ఇప్పటికైనా 'కాంగ్రెస్' మారాలి

- మాజీ మంత్రి హరీశ్ రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాతైనా కాంగ్రెస్ పార్టీ మారాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలోని లగచర్లకు నేతలెవరూ వెళ్లకుండా అడ్డుకొంటున్నారని, తెలంగాణలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు. లగచర్లలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని సిఎం అబద్ధాలు చెబుతున్నారు. ఫార్మా సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు జులై 19న గెజిట్ విడుదల చేశారు. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో పారిశ్రామిక కారిడార్ అని మాట మార్చారు. నిజాన్ని నిర్భయంగా అంగీకరించి పాత గెజిట్‌ను ఉపసంహరించుకోండి" అని సూచించారు."పారిశ్రామిక కారిడార్ పేరుతో కొత్త గెజిట్ విడుదల చేస్తేనే ప్రజలు నమ్ముతారు. సీఎం రేవంత్ లగచర్లకు వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడాలి. అంతే తప్ప పోలీసులను ఉపయోగించి అక్రమ కేసులు పెడితే కుదరదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో గోబెల్స్ ప్రచారం చేశారు. ఇప్పుడేమో కాళేశ్వరం నుంచి 20 టిఎంసిల మంచినీటిని హైదరాబాద్‌కు తీసుకెళ్తామని చెప్పి టెండరక్లు పిలవాలంటున్నారు. కాళేశ్వరం కూలిపోతే.. మరి 20 టిఎంసిలు ఎలా తీసుకెళ్తామంటున్నారు?" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

ఏ వాసులైనా మన భారతీయులే...

- కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మన నాగరికత వనవాసి, నగరవాసి, గ్రామ వాసి ఇలా ఉండేదని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. జగద్గురు ఆదిశంకరాచార్యులు నాలుగు పీఠాలు స్థాపించారని.. తన బాల్యంలో కంచి మఠం పరమాచార్య చంద్రశేఖరాచార్య సరస్వతి బోధనలు విన్నానని గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో నాలుగు రోజుల పాటు జరిగిన లోక్ మంథన్ ముగింపు వేడుకలకు ఆదివారం ఆరెస్సెస్ చీఫ్ మోహన్‌భాగవత్, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. " ఇప్పటికీ రాజకీయ ప్రస్తావన వచ్చినప్పుడు, కొంతమంది బయటి నుంచి వలస వచ్చారనే చర్చ జరుగుతోంది. తమిళనాడులో కొన్ని సుబ్రహ్మణ్యం స్వామి క్షేత్రాలు ఉన్నాయి. వాటిని వనవాసీలు తమ దైవంగా పూజిస్తారు. ఆదివాసీల పట్ల వివక్ష ఉందని కొందరు అక్కడక్కడ మాట్లాడుతున్నారు. వనవాసి, నగరవాసి, గ్రామవాసి ఎవరైనా మన భారతీయులే" అన్నారు.

నేడు ఢిల్లీకి సిఎం రేవంత్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ముఖ్యమంత్రి రేవంత్ రెడిసోమవారం ఢిల్లీ వెళ్లనున్నారు. సిఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పలువురు ఎంపిలు కూడా హస్తినకు వెళుతున్నట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలపై ముఖ్యమంత్రి కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉంది. ప్రజాపాలన విజయోత్సవాలకు ఎఐసిసి అధ్యక్షులు ఖర్గేతో పాటు అగ్ర నేతలు సోనియా, రాహుల్ గాంధీ, ఇతర ముఖ్య నేతలను కలిసి సిఎం ఆహ్వానించనున్నారు. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణపై కూడా హైకమాండ్‌తో సిఎం చర్చించనున్నట్టు తెలిసింది.

కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- నల్లగొండ జిల్లా కేతేపల్లిలో పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వాల్లో అస్థిరత, ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు ప్రజలు కమ్యూనిస్టు పార్టీని కోరుకుంటున్నారని, దానికి నేడు శ్రీలంకలో కొలువుదీరిన కమ్యూనిస్టు ప్రభుత్వం నిదర్శనమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలకేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాసరెడ్డి పేరు మీద నూతనంగా నిర్మించిన సిపిఎం కార్యాలయ (ఎన్ఎస్ఆర్) భవనాన్ని ఆదివారం తమ్మినేని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి మత రాజకీయాలను ప్రేరేపిస్తున్నదని అన్నారు. పన్నుల రూపంలో ప్రజాధనాన్ని కార్పొరేట్ శక్తులకు దారపోస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన మూసీ ప్రక్షాళనలో ఇళు ,, భూమిని కోల్పోతున్న నిర్వాసితులకు ప్రత్యామ్నాయ వనరులు కల్పించాలని కోరారు. సామాన్య ప్రజల హక్కులకు పాలక ప్రభుత్వాలు భంగం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వాలు నిరంకుశంగా వ్యవహరిస్తే ప్రజలు తిరగబడతారన్న విషయాన్ని గమనించి పరిపాలన చేయాలని సూచించారు. లగచర్ల ఘటనలో రైతులపై పెట్టిన కేసులను ప్రభుత్వం వెంటనే ఎత్తేయాలని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, రైతురుణమాఫీ, రైతుభరోసా పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారం ఉన్నా.. లేకున్నా.. పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరల గడీలను బద్దలు కొట్టి వారి ఆస్తులను పేదలకు పంచిన మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి పేరు మీద కార్యాలయం నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, సీనియర్ నాయకులు బోళ్ల నర్సింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, నాయకులు పాల్గొన్నారు.

సిపిఎం కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న తమ్మినేని

డేటా ఎంట్రీ కీలకం

- డోర్ లాక్, వలస వివరాలు సేకరించండి
- జార్ఖండ్ నుంచి కలెక్టర్లు, ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లో భట్టి ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సమగ్ర కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందనీ, డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం ఆయన జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర కుటుంబసర్వేవీడియోకాన్ఫరెన్స్‌లో ఉన్నతాధికారులు,కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. డేటా ఎంట్రీలో నాణ్యత చాలా ముఖ్యమైందన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. కాబట్టి వారికి ఫోన్‌కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను నమోదు చేయాలని సూచించారు. వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పాఠశాల్లో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం ప్రత్యేక దృష్టికి సాధించిందని చెప్పారు. ఈ రకమైన సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం, జీహెచ్ఎంసీ కమిషనర్, అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

మెట్రోరైల్‌ను మియాపూర్ నుంచి ఇస్నాపూర్ వరకు విస్తరించాలి

- మెట్రోరైల్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సత్యనారాయణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో



ఎంపి రఘునందన్‌రావుకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మెట్రోరైల్‌ను మియాపూర్ నుంచి సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మీదుగా ఇస్నాపూర్ వరకు పొడిగించాలని మెట్రోరైల్ సాధన సమితి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కె.సత్యనారాయణ కోరారు. ఈ మేరకు ఆదివారం మెట్రోరైల్ సాధన సమితి ఆధ్వర్యంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎంపి రఘునందన్‌రావును కలిసి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఇస్నాపూర్ వరకు మెట్రో రైలును విస్తరించాలని ప్రతిపాదించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జిఒలో పటాన్‌చెరు వరకు మాత్రమే ప్రతిపాదించిందని తెలిపారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందినసంగారెడ్డి జిల్లాకు లాభం జరగాలంటే పారిశ్రామికవాడ ఇస్నాపూర్ వరకు మెట్రోను పొడగించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించే విధంగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై కిషన్‌రెడ్డి, రఘునందన్‌రావు సానుకూలంగా స్పందించినట్టు మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్రోరైల్ సాధన సమితి సభ్యులు రుద్రారం శంకర్. అబ్దుల్ బాసిత్, ఈర్ల రాజు ముదిరాజ్, మెట్టు శ్రీధర్, పన్యాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

నా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు

- హైడ్రా కమిషనర్ రంగనాథ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తన ఇల్లు విషయంలో వస్తున్న వార్తలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. మధురానగర్‌లో తన ఇల్లు బఫర్ జోన్‌లో ఉందంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై ఆయన ఆదివారం స్పందిస్తూ.. "సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. 44 ఏళ్ల క్రితం మా నాన్న నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నాం. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకప్పటి పెద్ద చెరువునే 25 ఏళ్ల క్రితం కృష్ణకాంత్ పార్కుగా మార్చారు. కృష్ణకాంత్ పార్క్‌కు మా ఇంటికి మధ్య వేలాది ఇళ్లు ఉన్నాయి. చెరువు కట్టకు దిగువన 10 మీటర్లు దాటితే బఫర్ జోన్ పరిధిలోకి రావు. మా ఇల్లు చెరువు కట్టకు దాదాపు కిలోమీటర్ దూరంలో ఉంది" అని తెలిపారు.

ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ జాయింట్ ఇ-వేలం అమ్మకం ప్రకటన

IBC, 2016 క్రింద గోయింగ్ కన్సర్న్‌గా మరియు SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం సంబంధిత రూల్స్ 8(6) & 9 తో చదవబడే సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం విక్రయం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన

కార్పొరేట్‌డెటార్: మెస్సర్స్ ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు)
వ్యక్తిగత హామీదారులు/తనఖాదారులు: శ్రీ తాడిశెట్టి మురళీ మోహన్ మరియు శ్రీమతి తాడిశెట్టి వెంకటరమణ
రిజిస్టర్డ్ చిరునామా: డి.నెం. 6-23-6/ఎ, జయ టవర్స్, 05వ లైను, 04వ క్రాస్ రోడ్డు, అరండల్‌పేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 002, ఇండియా
లిక్విడేటర్: కాశి శ్రీనివాస్, (IBBI Registration: IBBI/IPA-003/IPA-ICAI-N-000237/2019-2020/12840).
Email: cirp.ethnictobacco@gmail.com, srinivaskashyap111080@gmail.com
మరియు
సెక్యూర్డ్ క్రెడిటార్స్ తరఫున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచి-2, హైదరాబాద్.
శ్రీమతి ఇ. రాధిక, ఛీఫ్ మేనేజర్, సంప్రదించండి: 8985622824, E-mail: sbi.18359@sbi.co.in

IBC కోడ్, 2016 క్రింద లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన ఆస్తులు లిక్విడేటర్ రూపొందించిన సంబంధిత నిబంధనలతో చదవబడే, సంబంధిత IBBI (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, 2016 & IBC, 2016 ప్రకారం లిక్విడేటర్ రూపొందించిన ప్రక్రియ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్స్ అనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, రిలయన్స్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ మరియు ఇండియన్ బ్యాంక్‌లకు అనుకూలంగా వ్యక్తిగత హామీదారులచే, మరియు **మెస్సర్స్ ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్),** తనఖా పెట్టబడిన భూమి & భవనం విక్రయం కోసం కార్పొరేట్ రుణగ్రహీత మరియు వ్యక్తిగత హామీదారులు/మార్ట్‌గేజర్‌లతో సహా సాధారణ ప్రజానీకానికి ఇ-వేలం విక్రయ నోటీసు ఇవ్వడమైనది. సదరు స్థిరాస్తుల కోసం సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 కింద రూల్స్ 8(6) & 9 తో జతచేయబడిన సెక్షన్ 13(4) క్రింద **22-08-2019** తేదీన ఆస్తులు స్వాధీనం చేసుకోబడినవి. ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడే", "ఎలా ఉన్నది అలాగే", "ఏది ఉందో అదే విధంగా" మరియు "ఏ ఇతర సహాయం లేకుండా"** పద్ధతిలో **27-12-2024** జాయింట్ ఇ-వేలం ప్రక్రియలో విక్రయించబడునని తెలియజేయడమైనది. ప్రతిపాదిత జాయింట్ ఇ-వేలం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

చరాస్తులు: గుంటూరు జిల్లా, ఈదులపాలెం గ్రామములో 8 ఎకరాల 60 సెంట్లలో నిర్మించినబడిన ఇండ స్ట్రియల్ రూఫ్ క్రింద ఏర్పాటు చేయబడిన ప్లాంట్ మరియు మెషినరీ మరియు స్వీకరించదగిన వాటితో కూడిన ఫైనాన్షియల్ ఆస్తులు.

స్థిరాస్తులు

వ.నెం	డాక్యుమెంట్ నెం.	ఆస్తి యజమాని పేరు	విస్తీర్ణము	విస్తీర్ణము
1	విక్రయ దస్తావేజు: 3192/2006 తేది: 17.10.2006 లీజు డీడ్: 246/2010 తేది: 23.01.2010	శ్రీ తాడిశెట్టి మురళీమోహన్ తండ్రి: తాడిశెట్టి నరసింహారావు	5 ఎకరాల	డి.నెం. 5/1, ఈదులపాలెం (గ్రా) జిపి, ప్రత్తిపాడు సబ్ డివిజన్, గుంటూరు జిల్లా. **స్థలమునకు హద్దులు: తూర్పు:** సర్కారు డొంక, **దక్షిణం:** సర్కారు డొంక (కొండవీడు డొంక), **పడమర:** వనమా వెంకటరత్నం & ఇతరులు, **ఉత్తరం:** సర్కారు డొంక.
2	విక్రయ దస్తావేజు: 4218/2008 లీజు డీడ్: 1372/2009 తేది: 05.06.2009 రెక్టిఫికేషన్ డీడ్: 825/2019 తేది: 14.06.2019	శ్రీమతి తాడిశెట్టి వెంకటరమణ, భర్త: తాడిశెట్టి నరసింహారావు	1 ఎకరం 30 సెంట్లు	డి.నెం. 5/1, ఈదులపాలెం (గ్రా) జిపి, ప్రత్తిపాడు సబ్ డివిజన్, గుంటూరు జిల్లా. **స్థలమునకు హద్దులు: తూర్పు:** తాడిశెట్టి మురళీమోహన్ యొక్క స్థలము బోర్డర్, **దక్షిణం:** సర్కారు డొంక బోర్డర్, **పడమర:** తాడిశెట్టి వెంకట రమణ యొక్క స్థలము బోర్డర్, **ఉత్తరం:** సర్కారు డొంక బోర్డర్.
3	విక్రయ దస్తావేజు: 3507/2006 తేది: 22.11.2006 లీజు డీడ్: 1373/2009 తేది: 05.06.2009 రెక్టిఫికేషన్ డీడ్: 1826/2019 తేది: 14.06.2019	శ్రీమతి తాడిశెట్టి వెంకటరమణ, భర్త: తాడిశెట్టి నరసింహారావు	2 ఎకరాలు	డి.నెం. 5/1, ఈదులపాలెం (గ్రా) జిపి, ప్రత్తిపాడు సబ్ డివిజన్, గుంటూరు జిల్లా. **స్థలమునకు హద్దులు: ఉత్తరం:** తాడిశెట్టి మురళీమోహన్ యొక్క స్థలము బోర్డర్, **దక్షిణం:** సర్కారు డొంక (కొండవీడు డొంక), **తూర్పు:** వనమా వెంకటరత్నం, **పడమర:** సర్కారు డొంక.
4	విక్రయ దస్తావేజు: 504/2009 తేది: 25.09.2009 లీజు డీడ్: 4827/2010 తేది: 27.09.2010	శ్రీ తాడిశెట్టి మురళీమోహన్ తండ్రి: తాడిశెట్టి నరసింహారావు	30 సెంట్లు	డి.నెం. 744, ఈదులపాలెం (గ్రా) జిపి, ప్రత్తిపాడు సబ్ డివిజన్, గుంటూరు జిల్లా. **స్థలమునకు హద్దులు: ఉత్తరం:** తాడిశెట్టి మురళీమోహన్ చెందిన స్థలము, **దక్షిణం:** సర్కారు డొంక, **తూర్పు:** సర్కారు డొంక, **పడమర:** సర్కారు డొంక.

పైన పేర్కొన్న మొత్తం నాలుగు ఆస్తులు వెరశి 8 ఎకరాల 60 సెంట్ల భూమి మరియు అందులో 2,92,038 చ॥అ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన భవనములు, ఇండస్ట్రియల్ షెడ్స్‌తో సహా

రిజర్వు ధర:	రూ. 46,62,00,000/- (నలభై ఆరు కోట్ల అరవై రెండు లక్షల రూపాయలు)
డిపాజిట్ చేయవలసిన బయానా:	రూ. 4,66,20,000/- (నాలుగు కోట్ల అరవై ఆరు లక్షల ఇరవై వేల రూపాయలు)
అర్హత పొందిన డాక్యుమెంట్లు సమర్పించుటకు చివరి తేదీ/ఇఓఐ	15.12.2024
సైట్ సందర్శన మరియు సమాచారాన్ని పంచుకోవడం	18.12.2024 నుండి 24.12.2024
బయనా దాఖలుకు చివరి తేది	25.12.2024
ఇ-వేలం తేది మరియు సమయం	27.12.2024 ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 10,00,000/- (పది లక్షల రూపాయలు మాత్రమే) గుణిజములతో

గమనిక:
1) ఆస్తులు ఉమ్మడిగా విక్రయించబడతాయి మరియు విడివిడిగా ఆస్తుల కోసం వేలం అనుమతించబడదు.
2) ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ మరియు ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్లు స్థాపించబడిన ఆస్తులు. భూమి, భవనాలు మరియు ప్లాంట్ మరియు యంత్రాలు ఒకే ప్రాంగణంలో సాధారణ కాంపౌండ్ వాల్‌తో ఉన్నాయి, స్పష్టమైన సరిహద్దులు లేవు మరియు విడదీయడానికి లేకుండా ఉన్నాయి కనుక బిడ్డర్లు ETIL మరియు Ind Tob రెండింటికీ కలిపి వేలం వేయవలెను. ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ మరియు ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏకకాలంలో చేయబడిన ప్రకటన) విలువ గరిష్టీకరణ కోసం కలిపి బిడ్ చేసిన బిడ్‌లను మాత్రమే లిక్విడేటర్ పరిశీలిస్తారు.
3) NCLT, అమరావతి బెంచ్ జారీచేసిన IA (IBC)/316/2024 తేది: 26.09.2024 ఆర్డర్‌తో పాటు IA (IBC) 341/2022 తేది. 24.03.2023 లో CP నం. CP (IB)/30/7/AMR/2021 లో ఆర్డర్‌తో చదవబడే ఆదేశాలకు అనుగుణంగా జాయింట్ సేల్ నిర్వహించబడుతోంది.
4) ఇ-వేలం ప్రక్రియ కోసం వివరణాత్మక నిబంధనలు & షరతులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా www.sbi.co.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న జాయింట్ ఇ-వేలం ప్రక్రియ మెమోరాండమ్‌లో నిర్దేశించబడినవి.
5) వివరణాత్మక నిబంధనలు & షరతులు మరియు పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రం అనగా ఆస్తుల వివరాలతో కూడిన జాయింట్ ఇ-వేలం ప్రక్రియ మెమోరాండం, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మరియు అండర్‌టేకింగ్ ఫారం, ఆన్‌లైన్ వేలం విక్రయం యొక్క సాధారణ నిబంధనలు మరియు షరతులు వెబ్‌సైట్ https://bankauctions.in/ లో అందుబాటులో కలవు. **సంప్రదించండి: టి. జయ ప్రకాష్‌రెడ్డి, prakash@bankauctions.in, 8142000062/64/66**
పై షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులను, కాబోయే బిడ్డర్లు తనిఖీ చేసుకొనుటకు, మరిన్ని వివరాల కోసం దయచేసి రిజల్యూషన్ ఏజెంట్ మెస్సర్స్ రఘు అసోసీయేట్స్, శ్రీ వి.యన్.వి. సత్యనారాయణ (మొబైల్: 94140886500/8885552284)ను సంప్రదించగలరు.

ప్రదేశము: హైదరాబాద్
తేది: 25.11.2024
కాశి శ్రీనివాస్, లిక్విడేటర్
మెస్సర్స్ ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
మరియు సెక్యూర్డ్ క్రెడిటార్స్ తరఫున

మెస్సర్స్ Ind Tob ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ జాయింట్ ఇ-వేలం అమ్మకం ప్రకటన

IBC, 2016 క్రింద గోయింగ్ కన్సర్న్‌గా మరియు SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం సంబంధిత రూల్స్ 8(6) & 9 తో చదవబడే సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం విక్రయం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన

కార్పొరేట్‌డెటార్: మెస్సర్స్ Ind Tob ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో కలదు), కార్పొరేట్ డెటర్, వ్యక్తిగత హామీదారులు/తనఖాదారులు: శ్రీ తాడిశెట్టి వెంకటరావు మరియు తాడిశెట్టి మురళీ మోహన్
రిజిస్టర్డ్ చిరునామా: డి.నెం. 6-5-15, 15వ లైను, 04వ క్రాస్ రోడ్డు, అరండల్‌పేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 002, ఇండియా
లిక్విడేటర్: కాశి శ్రీనివాస్, (IBBI Registration: IBBI/IPA-003/IPA-ICAI-N-000237/2019-2020/12840).
Email: cirp.indtob@gmail.com, srinivaskashyap111080@gmail.com
మరియు
సెక్యూర్డ్ క్రెడిటార్స్ తరఫున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచి-2, హైదరాబాద్.
శ్రీమతి ఇ. రాధిక, ఛీఫ్ మేనేజర్, సంప్రదించండి: 8985622824, E-mail: sbi.18359@sbi.co.in

IBC కోడ్, 2016 క్రింద లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగమైన ఆస్తులు లిక్విడేటర్ రూపొందించిన సంబంధిత నిబంధనలతో చదవబడే, సంబంధిత IBBI (లిక్విడేషన్ ప్రాసెస్) నిబంధనలు, 2016 & IBC, 2016 ప్రకారం లిక్విడేటర్ రూపొందించిన ప్రక్రియ మరియు సెక్యూర్డ్ క్రెడిటార్స్ అనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అనుకూలంగా వ్యక్తిగత హామీదారులచే, మరియు **మెస్సర్స్ Ind Tob ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్),** తనఖా పెట్టబడిన భూమి & భవనం విక్రయం కోసం కార్పొరేట్ రుణగ్రహీత మరియు వ్యక్తిగత హామీదారులు/మార్ట్‌గేజర్‌లతో సహా సాధారణ ప్రజానీకానికి ఇ-వేలం విక్రయ నోటీసు ఇవ్వడమైనది మరియు సదరు స్థిరాస్తుల కోసం సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 కింద రూల్స్ 8(6) & 9 తో జతచేయబడిన సెక్షన్ 13(4) క్రింద **22-08-2019** తేదీన ఆస్తులు స్వాధీనం చేసుకోబడినవి. ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడే", "ఎలా ఉన్నది అలాగే", "ఏది ఉందో అదే విధంగా" మరియు "ఏ ఇతర సహాయం లేకుండా"** పద్ధతిలో **27-12-2024** జాయింట్ ఇ-వేలం ప్రక్రియలో విక్రయించబడునని తెలియజేయడమైనది. ప్రతిపాదిత జాయింట్ ఇ-వేలం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తుల వివరణ

వ.నెం	డాక్యుమెంట్ నెం.	ఆస్తి యజమాని పేరు	విస్తీర్ణము	విస్తీర్ణము
1	5385/2009 తేది: 23.11.2009 లీజు డీడ్: 5743/2009 తేది: 21.12.2009	శ్రీ తాడిశెట్టి వెంకటరావు తండ్రి: తాడిశెట్టి నరసింహారావు	3 ఎకరాల 83 సెంట్లు	డి.నెం. 4/6, ఈదులపాలెం (గ్రా) జిపి, గుంటూరు జిల్లా. **స్థలమునకు హద్దులు: ఉత్తరం:** జొన్నలగడ్డ జోజయ్యకు చెందిన స్థలము, **దక్షిణం:** సర్కారు డొంక (కొండవీడు డొంక), **తూర్పు:** తాడిశెట్టి మురళీమోహన్‌కు చెందిన స్థలము, **పడమర:** శ్రీమతి మారెళ్ళ ఇందిరా చేత తాడిశెట్టి మురళీమోహన్‌కు అమ్మిన స్థలము.
2	విక్రయ దస్తావేజు: 235/2012 తేది: 19.01.2012 డాక్యుమెంట్ నెం. 250/2012, తేది: 20.01.2012, డాక్యుమెంట్ నెం. 379/2012, తేది: 28.01.2012, డాక్యుమెంట్ నెం.2473/2012, తేది: 20.06.2012, లీజు డీడ్ నెం. 5796/2012, తేది: 19.12.2012	శ్రీమతి తాడిశెట్టి వెంకటరావు తండ్రి: తాడిశెట్టి నరసింహారావు	5 ఎకరాల 81 సెంట్లు	డి.నెం. 4/3, 4/4, 4/5, ఈదులపాలెం (గ్రా) జిపి, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. **స్థలమునకు హద్దులు: ఉత్తరం:** సర్కారు డొంక (కొండవీడు డొంక), **దక్షిణం:** మెస్సర్స్ Ind Tob ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన గోడౌన్, **తూర్పు:** ఎతినిక్ టొబాకో త్రెస్సింగ్ ఫ్యాక్టరీ, **పడమర:** ఉగ్గిరాల దొనరావుకు చెందిన స్థలము.
3	విక్రయ దస్తావేజు: 5740/2009 తేది: 21.12.2009 లీజు డీడ్ నెం. 5742/2009, తేది: 21.12.2009 & 1821/2019, తేది: 14.06.2019	శ్రీమతి తాడిశెట్టి మురళీమోహన్ తండ్రి: తాడిశెట్టి నరసింహారావు	2 ఎకరాల 33 సెంట్లు	డి.నెం. 4/6, ఈదులపాలెం (గ్రా) జిపి, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. **స్థలమునకు హద్దులు: ఉత్తరం:** ఉగ్గిరాల దొనరావు & జొన్నలగడ్డ గోపయ్యకు చెందిన స్థలము, **దక్షిణం:** సర్కారు డొంక (కొండవీడు డొంక), **తూర్పు:** తాడిశెట్టి వెంకటరావుకు చెందిన స్థలము, **పడమర:** మోదుగుల సుబ్బారెడ్డికి చెందిన స్థలము.
4	విక్రయ దస్తావేజు: 5386/2009 తేది: 23.11.2009 లీజు డీడ్ నెం. 5741/2009, తేది: 21.12.2009 & 1822/2019, తేది: 14.06.2019	శ్రీ తాడిశెట్టి మురళీమోహన్ తండ్రి: తాడిశెట్టి నరసింహారావు	56 సెంట్లు	డి.నెం. 4/6, ఈదులపాలెం (గ్రా) జిపి, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. **స్థలమునకు హద్దులు: ఉత్తరం:** జొన్నలగడ్డ జోజయ్యకు చెందిన స్థలము, **దక్షిణం:** సర్కారు డొంక (కొండవీడు డొంక), **తూర్పు:** ఎగ్జిక్యూటెంట్స్ స్థలము, **పడమర:** తాడిశెట్టి వెంకటరావుకు చెందిన స్థలము.
5	విక్రయ దస్తావేజు: 504/2009 తేది: 25.09.2009 & 1021/2009, తేది: 04.05.2009 & 2732/2010, తేది: 21.06.2010, లీజు డీడ్ నెం. 1374/2011, తేది: 20.04.2011	శ్రీ తాడిశెట్టి మురళీమోహన్ తండ్రి: తాడిశెట్టి నరసింహారావు	2 ఎకరాల 38 సెంట్లు	సర్వే నెం. 774, యనమదల జిపి (గ్రా) జిపి, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా. **స్థలమునకు హద్దులు: ఉత్తరం:** సర్కారు డొంక (కొండవీడు డొంక), **దక్షిణం:** బొమ్మిడాల నారాయణమూర్తికి చెందిన స్థలము, **తూర్పు:** కెనాల్, **పడమర:** సర్కారు డొంక (కొండవీడు డొంక).
	మొత్తం		14.91 ఎకరాలు	
6	పైన పేర్కొన్న మొత్తం ఐదు ఆస్తులు వెరశి 14 ఎకరాల 91 సెంట్ల భూమి మరియు అందులో 5,54,586 చ॥అ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన భవనములు, ఇండస్ట్రియల్ షెడ్స్‌తో సహా			
7	స్వీకరించదగిన వాటితో కూడిన ఫైనాన్షియల్ ఆస్తులు.			

రిజర్వు ధర:	రూ. 61,38,00,000/- (అరవై ఒక్క కోట్ల ముప్పై ఎనిమిది లక్షలు రూపాయలు)
డిపాజిట్ చేయవలసిన బయానా:	రూ. 6,13,80,000/- (ఆరు కోట్ల పదమూడు లక్షల ఎనభై వేల రూపాయలు)
అర్హత పొందిన డాక్యుమెంట్లు సమర్పించుటకు చివరి తేదీ/ఇఓఐ	15.12.2024
సైట్ సందర్శన మరియు సమాచారాన్ని పంచుకోవడం	18.12.2024 నుండి 24.12.2024
బయనా దాఖలుకు చివరి తేది	25.12.2024
ఇ-వేలం తేది మరియు సమయం	27.12.2024 ఉ. 11.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు
బిడ్ పెంపుదల మొత్తం	రూ. 10,00,000/- (పది లక్షలు మాత్రమే) గుణిజములతో

గమనిక:
1) ఆస్తులు ఉమ్మడిగా విక్రయించబడతాయి మరియు విడివిడిగా ఆస్తుల కోసం వేలం అనుమతించబడదు.
2) ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ మరియు ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్లు స్థాపించబడిన ఆస్తులు. భూమి, భవనాలు మరియు ప్లాంట్ మరియు యంత్రాలు ఒకే ప్రాంగణంలో సాధారణ కాంపౌండ్ వాల్‌తో ఉన్నాయి, స్పష్టమైన సరిహద్దులు లేవు మరియు విడదీయడానికి లేకుండా ఉన్నాయి కనుక బిడ్డర్లు ETIL మరియు Ind Tob రెండింటికీ కలిపి వేలం వేయవలెను. ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ మరియు ఇండ్ టాబ్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏకకాలంలో చేయబడిన ప్రకటన) విలువ గరిష్టీకరణ కోసం కలిపి బిడ్ చేసిన బిడ్‌లను మాత్రమే లిక్విడేటర్ పరిశీలిస్తారు.
3) NCLT, అమరావతి బెంచ్ జారీచేసిన IA (IBC)/319/2024 తేది: 26.09.2024 ఆర్డర్‌తో పాటు IA (IBC) 338/2022 తేది. 24.03.2023 లో CP నం. CP (IB)/33/7/AMR/2021 లో ఆర్డర్‌తో చదవబడే ఆదేశాలకు అనుగుణంగా జాయింట్ సేల్ నిర్వహించబడుతోంది.
4) ఇ-వేలం ప్రక్రియ కోసం వివరణాత్మక నిబంధనలు & షరతులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా www.sbi.co.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న జాయింట్ ఇ-వేలం ప్రక్రియ మెమోరాండమ్‌లో నిర్దేశించబడినవి.
5) వివరణాత్మక నిబంధనలు & షరతులు మరియు పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రం అనగా ఆస్తుల వివరాలతో కూడిన జాయింట్ ఇ-వేలం ప్రక్రియ మెమోరాండం, ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్ మరియు అండర్‌టేకింగ్ ఫారం, ఆన్‌లైన్ వేలం విక్రయం యొక్క సాధారణ నిబంధనలు మరియు షరతులు వెబ్‌సైట్ https://bankauctions.in/ లో అందుబాటులో కలవు. సంప్రదించండి: టి. జయ ప్రకాష్‌రెడ్డి, prakash@bankauctions.in, 8142000062/64/66.
పై షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులను, కాబోయే బిడ్డర్లు తనిఖీ చేసుకొనుటకు, మరిన్ని వివరాల కోసం దయచేసి రిజల్యూషన్ ఏజెంట్ మెస్సర్స్ రఘు అసోసీయేట్స్, శ్రీ వి.యన్.వి. సత్యనారాయణ (మొబైల్: 94140886500/8885552284)ను సంప్రదించగలరు.

ప్రదేశము: హైదరాబాద్
తేది: 25.11.2024
కాశి శ్రీనివాస్, లిక్విడేటర్
మెస్సర్స్ Ind Tob ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
మరియు సెక్యూర్డ్ క్రెడిటార్స్ తరఫున

జీవ పరిణామానికి బ్రహ్మాండమైన ఆధారాలు

- ఆధిపత్యం నిలబెట్టుకునేందుకే దానిపై వ్యతిరేకత
- జీవ పరిణామ సిద్ధాంతం గొప్ప శాస్త్రం : ప్రొఫెసర్ ఎ రామచంద్రయ్య
- జెవివి ఆధ్వర్యంలో జీవ పరిణామ సిద్ధాంత ప్రచారోద్యమం ప్రారంభం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

జీవ పరిణామానికి బ్రహ్మాండమైన ఆధారాలున్నాయని జన విజ్ఞాన వేదిక సైన్స్ కమ్యూనికేషన్స్ కన్వీనర్, ఎన్ఐటి (వరంగల్) ప్రొఫెసర్ ఎ రామచంద్రయ్య తెలిపారు. జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చెలిమల రాజేశ్వర్‌రావు అధ్యక్షతన ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో "జీవ పరిణామ సిద్ధాంత ప్రచార కార్యక్రమం" ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో జెవివి గౌరవాధ్యక్షులు, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ దాసరి ప్రసాద్ రావు ప్రచారోద్యమ గోడపత్రికను విడుదల చేశారు. జెవివి రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ కట్టా సత్య ప్రసాద్ రచించిన "దాచేస్తే దాగని సత్యం జీవ పరిణామం" పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ ఆధిపత్యం నిలబెట్టుకునేందుకు జీవ పరిణామ సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. ఆధునిక దేశంగా చెప్పుకునే అమెరికాలోనూ ఈ పాఠాలు చెప్పకపోవడం అందుకేనని తెలిపారు. ఈ సిద్ధాంతం బోధించకుండా శాస్త్రీయ అధ్యయనానికి అర్థమే ఉండదని తెలిపారు. మన దేశంలోనూ పదవ తరగతి వరకు దీన్ని తీసేసే కుట్ర చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ పబ్బం గడుపుకునేందుకే మత సిద్ధాంతాలని చెప్పారు. ప్రజల్లో సత్య దృక్పథం పెంచేందుకు వాస్తవికత చెప్పాలని సూచించారు. పరిణామ వాదానికి వ్యతిరేకంగా సృష్టి వాదాన్ని కోటాను కోట్ల మంది నమ్ముతున్న సమయంలో చార్లెస్ డార్విన్ చెప్పిన సత్యంతో ప్రజలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. గెలిలియో సూర్య కేంద్ర సిద్ధాంతం ప్రతిపాదించినప్పుడు, డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినప్పటి నుంచి వ్యతిరేకత ఎదురైనా వెనక్కి తగ్గలేదని గుర్తుచేశారు. ప్రజల్లో శాస్త్ర ప్రచారం, మూఢ నమ్మకాలను తొలగించేందుకు జీవ పరిణామ సిద్ధాంతం గొప్ప అవకాశమని అభిప్రాయపడ్డారు. ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా జీవ పరిణామ సిద్ధాంతం గొప్ప సైన్సు అని తెలిపారు. 1859 నవంబర్ 24 నాడు, చార్లెస్ డార్విన్ తన ప్రతిష్టాత్మక "ఆరిజన్ ఆఫ్ స్పీసిస్" గ్రంథాన్ని ప్రచురించిన రోజని, అందువల్ల నవంబర్ 24 తేదీని ప్రపంచ పరిణామ దినోత్సవంగా ప్రపంచమంతా జరుపుకుంటున్నామని తెలియజేశారు. డార్విన్ సిద్ధాంతాలపై నేటికీ ఆంక్షలు కొనసాగటం ఎంతో విచారకరమని అన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొ. రామచంద్రయ్య

డాక్టర్ దాసరి ప్రసాద్‌రావు మాట్లాడుతూ ఆధునిక వైద్యశాస్త్ర రంగంలో అనేక విప్లవాత్మక పరిశోధనలకు, ఆవిష్కరణలకు మూలం డార్విన్ ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతమని నొక్కివక్కాణించారు. అంతటి ప్రాధాన్యత కలిగిన జీవ పరిణామవాద సిద్ధాంతంపై జెవీవీ ప్రచార ఉద్యమాన్ని చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జీవ పరిణామ సిద్ధాంత విశేషాలను ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలని ఆయన కోరారు.

చెలిమల రాజేశ్వర్ మాట్లాడుతూ ఆరంభం నుంచి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతం పలు మతాల ఆంక్షలను తట్టుకునీ, అనేక రుజువులతో నేటికీ నిలబడిందని గుర్తు చేశారు. తన ప్రఖ్యాత బిగిల్ ఓడ పర్యటన, తదనంతరం 20 సంవత్సరాలుపైగా ఆయన చేసిన కఠోర అధ్యయనం, పరిశోధనల వల్లే ఇంతటి మహత్తర జీవ పరిణామ సిద్ధాంతానికి రూపం ఇచ్చారని ఆయన కొనియాడారు. శాస్త్రవేత్తల పరిశోధనలు, త్యాగాల వల్లే సమాజం అభివృద్ధి చెందుతున్నదని, ప్రజల జీవితాలను మెరుగుపరిచే అటువంటి శాస్త్రవేత్తల కృషిని అడ్డుకోవడం తగదని ఆయన హితవు చెప్పారు.

సిసిఎంబి రీసెర్చ్ స్కాలర్ ఆదిత్య మాట్లాడుతూ జీవులన్నిటి మధ్య సారూప్యం ఉందని, దానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉదాహరణకు మనుషులపై వివిధ రకాల మందుల, వైద్య చికిత్సల ప్రభావాల గురించి అంచనా వేసేందుకు ముందుగా ప్రయోగశాలలో ఎలుకలపై, కోతులపై శాస్త్రవేత్తలు పరీక్షలు చేస్తారని గుర్తు చేశారు. జీవుల మధ్య, వాటి డిఎన్ఎ జన్యువుల మధ్య సారూప్యం ఉంది కాబట్టే శాస్త్రవేత్తలు ఇలాంటి పరిశోధనలు చేయగలుగుతున్నారని వివరించారు. కోతి నుంచి మనిషి వచ్చాడని చెప్పే పరిణామ సిద్ధాంత ప్రకటనను చాలా యాంత్రికంగా అర్థం చేసుకుంటున్నారనీ, దానివల్ల గందరగోళానికి లోనవుతున్నారని అన్నారు. ఈ శాస్త్ర ప్రకటన సరైన అర్థం, ఒకే ఉమ్మడి జీవి నుంచి కోతులు, మానవులు పరిణామం చెందాయని వివరించారు.

జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా రాజా మాట్లాడుతూ శాస్త్రీయ అవగాహనను మన సమాజంలో, ప్రధానంగా విద్యార్థుల్లో పెంపొందించడానికి డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని జెవివి నిర్ణయించిందని తెలిపారు. నవంబర్ 24 నుంచి ప్రారంభించి 2025 ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం వరకు ఈ జీవపరిణామ సిద్ధాంత ప్రచారోద్యమానికి జెవివి పిలుపునిచ్చిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1,000 పైగా ఉపన్యాసాలు, సభలు, సదస్సులు నిర్వహిస్తామని అన్నారు.

అలాగే, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, డిబేట్, పోస్టర్ డిజైన్, క్విజ్, మొదలగు కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. ఈ ప్రచారోద్యమాన్ని ప్రజలలో విస్తృతంగా తీసుకు వెళ్లడం కోసం పుస్తకాలు, బుక్‌లెట్స్, పిపిటి స్లైడ్స్, మొదలగు ప్రచార సామాగ్రిని సిద్ధం చేస్తున్నామన్నారు. జెవివి చేపట్టిన ఈ విస్తృత శాస్త్ర ప్రచార ఉద్యమానికి సహకరించాలని సైన్స్ ప్రియులు, ఉపాధ్యాయులు, మేధావులు, ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జెవివి రాష్ట్ర నాయకులు రావుల వరప్రసాద్, పి.ఆనంద్ కుమార్, జగన్మోహన్ రావు, ఎం శ్రీనివాస్, రవీంద్రబాబు, ఎన్ శ్రీనివాసరావు, యు.సాయిబాబా, కురుమయ్య, లక్ష్మీ నరసయ్య, ఎం రంగాచారి, రాములయ్య, అల్తాఫ్, చాగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి

నాణ్యమైన విత్తనాలందించడంలో ఉద్యోగులది కీలక పాత్ర

- ఆత్మీయ సమ్మేళనంలో జెఎసి చైర్మన్ లచ్చిరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నాణ్యమైన విత్తనాలందించడంలో విత్తన ధ్రువీకరణ ఉద్యోగులది కీలక పాత్ర అని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) చైర్మన్ వి లచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థకు చెందిన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన ధ్రువీరణ సంస్థను వ్యవసాయ సహకార శాఖ ప్రత్యేక విభాగం కింద పరిగణించి, డిపార్ట్ మెంట్ హోదా కల్పించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. సంస్థ అభివృద్ధి విషయంలో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తిరుపతి నాయక్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో విత్తన ధృవీకరణ సంస్థల పనితీరు అధ్యయనం చేసి విభాగంలో మార్పులు తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సర్కార్‌కు సూచించారు. తెలంగాణ విత్తన రంగ అభివృద్ధిలో ధ్రువీకరణ అధికారుల పాత్ర, ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించారు. ఉద్యోగుల పెన్షన్‌ను రూ. 30 వేలకు పెంచాలనీ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పరిగణించాలనీ, ఉద్యోగులకు కొత్త హెల్త్ ఇన్స్యూరెన్స్ పాలసీని తీసుకొచ్చి ఆరోగ్య భద్రత కల్పించాలని సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ విత్తన ధ్రువీరకరణ అధికారుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.జయ ప్రకాష్, పెబ్బేటి మహేష్, కోశాధికారి పృథ్వీరాజ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

- బిఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్సీ కవిత పిలుపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నివాసంలో జగిత్యాల నియోజకవర్గ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేలు పార్టీ మారారనే అంశంతో సంబంధం లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకత మూట గట్టుకున్న ప్రభుత్వం భారత దేశ చరిత్రలో ఎక్కడా లేదని విమర్శించారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండా పార్టీ మారిన వ్యక్తులను ప్రజలు క్షమించరని వ్యాఖ్యానించారు. ఒక పార్టీ గుర్తుపై గెలిచి ఇంకో పార్టీకి మారిపోయినప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తేనే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. అలా కాకుండా పదవినే పట్టుకుని పాకులాడితే ప్రజలు క్షమించరని స్పష్టం చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన ఏ ఒక్క పథకాన్ని ప్రారంభించలేదని విమర్శించారు. అనంతరం బీసీ నాయకులతో సమావేశమై కులగణనపై చర్చించారు. రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం సమగ్రమైన నివేదికను కమిషన్‌కు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, బీసీ నేతలు గట్టు రాంచందర్‌రావు, బొల్లా శివశంకర్, రాజారాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఒగ్గు కథకు పర్యాయ పదం చుక్కా సత్తయ్య

- శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ

ప్రజాశక్తి - కల్చరల్

తెలంగాణ గడ్డ కళలకు కాణాచి ఎన్నో కళా రూపాలు వైభవంగా వెలుగు చూసిన నేలపై ఒగ్గు కళా రూపం అపురూపం అని శాసన మండలి ప్రతి పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఒగ్గు కథకు పర్యాయ పదం చుక్కా సత్తయ్య అని అయన పేర్కొన్నారు. శ్రీ త్యాగరాయ గానసభలోని కళా సంగీత నాట్య వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా చుక్కా సత్తయ్య యాదిలో సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మధుసూదనా చారి పాల్గొని మాట్లాడుతూ అక్షరం ముక్క రాకున్నా జాతీయ అంతర్జాతీయ స్థాయి కి వొగ్గు కథను నిలిపిన చుక్కా సత్తయ్య రాష్ట్ర విభజన వరకు బతికుంటే పద్మ అవార్డ్ దక్కేదన్నారు విఖ్యాత నటుడు ఎన్‌టిఆర్‌ను కూడా అయన తన ప్రదర్శనతో మెప్పించారు అని గుర్తు చేసుకున్నారు. ప్రధాన ప్రసంగం చేసిన రచయిత్రి శైలజ మిత్ర మాట్లాడుతూ ప్రతిభకు చదువుతో నిమిత్తం లేదు అని నిరూపించిన చుక్కా సత్తయ్య పలు విశ్వవిద్యాలయాల నుంచి సత్కారాలు పొందారు అని వివరించారు. జనగాం ప్రాంతంలో కుగ్రామం నుంచి వీధి ప్రదర్శన ల నుంచి రేడియో టివి, బిబిసి స్థాయికి ఎదిగిన చుక్కా సత్తయ్య ఒగ్గు కథ సమ్రాట్ బిరుదాంకితుడు అని చెప్పారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై కళా పోషకుడు పిఎస్అర్ మూర్తి , సంఘ సేవకుడు పి వెంకట రావు పాల్గొన్నారు.

తెలంగాణ విముక్తికి మరో ఉద్యమం

- 60 ఏళ్ల స్వరాష్ట్ర పోరాటంలో చెరిగిపోని సంతకం కెసిఆర్
- 29న రాష్ట్ర వ్యాప్తంగా దీక్షా దివస్ : కెటిఆర్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ కంబంధ హస్తాల నుంచి తెలంగాణను విముక్తి చేయడానికి మరో ఉద్యమం చేపట్టాల్సిన అవసరముందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. ఆదివార హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకుని పోరాటాలకు సిద్ధం కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని వ్యాఖ్యానించారు. "సమైక్య రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ పాలనలో ప్రతి వర్గం, ప్రతి మనిషి బతుకు చిద్రమైన పరిస్థితి. మళ్లీ ఈ రోజు రాష్ట్రంలో ఆ పరిస్థితులు కనబడుతున్నాయి. అదే నిర్బంధం, అదే అణిచివేత, అవే దుర్భర పరిస్థితులు, ఆందోళనకరమైన వాతావరణం. నాడు ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కేసీఆర్ స్ఫూర్తితో నేడు మళ్లీ ఢిల్లీలోని పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణలో బతుకు అంధకారమైందని రైతులు, ఆటో కార్మికులు, నిర్మాణ రంగంలో ఉండే కూలీలు అట్టడుగు స్థాయి నుంచి సంపన్న వర్గాల వరకు అందరూ బాధపడుతున్నారు" అని కెటిఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని కొంతమంది బీరాలు పలుకుతున్నారని విమర్శించారు. అలాంటి వారు ఒక సారి చరిత్ర పుటలను తిరగేసి చూడాలని హితవు పలికారు. "60 ఏళ్ల తెలంగాణ ఉద్యమంపై కెసిఆర్ చెరిగిపోని సంతకం చేశారు. 2009 నవంబర్ 29న దీక్ష చేపట్టారు. 'కెసిఆర్ సచ్చుడో... తెలంగాణ వచ్చుడో' అన్న మాట దేశ రాజకీయాలను కదిలించింది. ఉద్యమంలో ఉన్న నిర్బంధాలు ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయి. వాటిని ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి" అని కెటిఆర్ పిలుపునిచ్చారు. దీక్షా దివస్‌ను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రకటించారు. ఈ నెల 29న రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో, పార్టీ కార్యాలయాల్లో దీక్షా దివస్ ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వాటిని విజయవంతం చేసేందుకు పార్టీలోని సీనియర్ నాయకులకు జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించినట్టు తెలిపారు. దీక్షా దివస్ చివరి రోజు డిసెంబర్ 9న మేడ్చల్‌లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణతో కార్యక్రమాన్ని ముగించనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలందరూ పాల్గొంటారని కేటీఆర్ తెలిపారు.

నిమ్స్‌లో అన్నదానం

"మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిమ్స్ హాస్పిటల్ పాత్ర ఎంతో ఘనమైనది. నాడు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలించడం జరిగింది. దీక్ష ముగిసే వరకు ఉద్యమానికి కేరాఫ్‌గా నిమ్స్ నిలిచింది.

స్వరాష్ట్ర ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారిన పాత జ్ఞాపకాలను స్ఫూర్తిగా తీసుకుంటూ నవంబర్ 29న నిమ్స్ ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తాం. రోగులకు పండ్లు, బట్టలు పంచుతాం" అని కెటిఆర్ తెలిపారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నయా కిడ్నాపర్లు

- ప్లాట్లు అమ్ముతామంటూ ఫోన్ కాల్స్
- రియల్ ఎస్టేట్ వ్యాపారి నారాయణ కిడ్నాప్.. విడుదల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నయా కిడ్నాపర్స్ హల్‌చల్ చేస్తున్నారు. ప్లాట్స్ అమ్ముతామంటూ లేడీస్ వాయిస్ కాల్స్‌లో పలువురికి ఫోన్లు చేసి ప్లాట్స్ ఉన్నవి అమ్మి పెట్టమంటూ మాటలు కలుపుతూ వ్యాపారులను కిడ్నాప్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనే రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఇబ్రహీంపట్నం పట్టణం బోయవాడకు చెందిన నారాయణకు గుర్తు తెలియని వ్యక్తులు వారం రోజులుగా ఫోన్ కాల్ చేస్తూ తమకు ప్లాట్స్ ఉన్నవి అమ్మి పెట్టమని అడుగుతున్నారు. నారాయణ సరే అనడటంతో బొంగుళూర్ గేట్ సమీపంలోని మెట్రో సిటీ వెంచర్‌కి ఆదివారం పిలిపించుకున్నారు. అప్పటికే అక్కడ ఉన్న నలుగురు అగంతకులు నారాయణ కండ్లకు గంతలు కట్టి, గుర్తు తెలియని ప్రదేశానికి తీసుకెళ్లారు. నారాయణ తలకు గన్ గురిపెట్టి కోటీ రూపాయలు డిమాండ్ చేశారు. ఈ ఘటనతో ఒక్కసారిగా బెదిరిపోయిన నారాయణ భయంతో వణుకుతూ డబ్బులు లేవని చెప్పడంతో పది ఖాళీ పేపర్స్ మీద సంతకాలు చేయించుకున్నారు. అనంతరం ఒఆర్ఆర్‌పై నారాయణతోపాటు అతని డ్రైవర్‌ను వదిలిపెట్టిన ఆగంతకులు అక్కడి నుంచి పారిపోయారు. బాధితుడు నారాయణ ఆదిభట్ల పిఎస్‌లో జరిగిన ఘటనపై ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు

ప్రెస్‌మీట్ పెట్టే స్వేచ్ఛ కూడా లేదా?

- అరెస్టులకు భయపడం... బిల్లులిచ్చేదాకా పోరాటం
- ఇవ్వని వాటిని కూడా ఇచ్చామనడం సిఎం హోదాకు తగదు : యాదయ్యగౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తాము గ్రామాల్లో అభివృద్ధి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను ఇవ్వలేదని ప్రెస్‌మీట్ పెట్టి చెప్పే స్వేచ్ఛ లేదా? ఉగ్రవాదుల లెక్క మాజీ సర్పంచులను అరెస్టు చేయడం ఏంటి? పోలీసు స్టేషన్లకు తరలించడం ఏంటి? అని తెలంగాణ సర్పంచుల సంఘం జెఎసి రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపాక నాగయ్య, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి పూడూరి నవీన్‌గౌడ్, కార్యదర్శి శేషబోయిన మల్లేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిసెంబర్ ఒకటో తేదీ వరకు పెండింగ్ బిల్లులను ఇవ్వకపోతే మాజీ సర్పంచులంతా కుటుంబ సభ్యులతో ఆందోళనకు దిగుతారని హెచ్చరించారు. గ్రామాల్లో మాజీ సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి రూ.750 కోట్ల బిల్లులను చెల్లించామని సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పడం ఆయనకు తగదన్నారు. ఆదివారం సచివాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రెస్‌మీట్ పెట్టి వివరాలు వెల్లడిస్తామన్న తమను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకూ పంచాయతీ కార్మికులకు వేతనాలు, వీధిలైట్లు, బోర్ మోటార్లకు కరెంటు బిల్లులు, ఉపాధి హామీ చట్టం కింద వేసిన సిసి రోడ్లు, కట్టిన పంచాయతీ భవనాలకే బిల్లులు వచ్చాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎస్‌డీఎఫ్ నిధులుగానీ, ఎస్ఎఫ్‌సీ నిధులుగానీ ఇవ్వలేదని తేల్చిచెప్పారు. పంచాయతీ జనరల్ ఫండ్ నిధులను ఫ్రీజింగ్‌లో పెట్టారని తెలిపారు. ఇప్పటికీ సర్పంచుల చెక్కులు ట్రెజరీలో మూలుగుతున్నాయని చెప్పారు. 2024 కి పూర్వం పెండింగ్ నిధుల్లో ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు 40 వేల కోట్ల బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసిందనీ, మాజీ సర్పంచులకు చెందిన రూ.1200 కోట్ల పెండింగ్ బిల్లులను ఇవ్వడానికి ఎందుకు చేతులు రావడం లేదని ప్రశ్నించారు. మాజీ సర్పంచులను మంత్రులు, ఆఫీసర్లు సచివాలయం చుట్టూ, అసెంబ్లీ చుట్టూ తిప్పించుకోవడం తగదని, ఇది కక్షసాధింపే అవుతుందని చెప్పారు. భేషజాలకు పోకుండా మాజీ సర్పంచుల బాధల్ని అర్థం చేసుకొని ఇచ్చేది కాస్త ఒకేసారి బిల్లుల్ని విడుదల చేయాలని కోరారు.

కాంట్రాక్ట్ ఎఎన్ఎంలందరినీ రెగ్యులర్ చేయాలి

- నేడు డిఎంహెచ్ఒ కార్యాలయాల ముందు ధర్నాలు
- జయప్రదం చేయాలి : వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంట్రాక్ట్ ఎఎన్ఎంలందరిని యధావిధిగా రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో నవంబర్ 25న (నేడు) 33 జిల్లాల డిఎంహెచ్ఒ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తున్నట్టు వైద్యారోగ్యశాఖలోని అన్ని యూనియన్లు, అసోసియేషన్ల ఆధ్వర్యంలో గల వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ తెలిపింది. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన కమిటీ సమావేశంలో ఆ కమిటీ రాష్ట్ర నాయకులు కె యాద నాయక్, కె సాయి రెడ్డి, శ్యాంసుందర్, శ్రీనివాస్, ఈ. కిరణ్ రెడ్డి, మధురిమ, మమత, ఎ కవిత, సకల రెడ్డి, ఎండి ఫసియుద్దీన్, జి రాజశేఖర్, మత్స్యగిరి, ప్రియాంక, కె సరోజ, పి మంజుల, పుష్పలత, విజయ తదితరులు పాల్గొన్నారు.ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైద్యారోగ్యశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న ఎఎన్ఎంలు 20 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నా రెగ్యులర్ చేయకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు, నిరవధిక సమ్మెలు జరిగాయని ఆయా ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్ 2న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉన్నా... ఆ కమిటీ రిపోర్ట్ లేకుండా రాత పరీక్ష తేదీలు ప్రకటించడం వల్ల ఏఎన్ఎం తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ కమిటీని ఏఎన్ఎంలతో సమావేశపరిచి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్ట్ ఎఎన్ఎంలకు రాత పరీక్ష లేకుండా యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలకు ప్రభుత్వ స్పందనను బట్టి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య

- వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో ఘటన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన వికారాబాద్ జిల్లా యాలాల మండలంలోని నాగసముందర్ గ్రామంలో ఆదివారం జరిగింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగసముందర్ గ్రామానికి చెందిన మాసుల యాదప్ప (42), మాసుల జ్యోతి (32) దంపతులు. వీరికి కూతురు శ్రీలత, కుమారుడు సందీప్ ఉన్నారు. రెండేండ్ల క్రితం కూతురు వివాహం చేశారు. దీని కోసం దాదాపు రూ.7లక్షల వరకు అప్పు అయింది. వీరు వ్యవసాయ కూలీగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే కూతురి పెళ్లికి చేసిన అప్పు తీరకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ క్రమంలోనే పత్తికి వాడే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న యాలాల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తాండూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కూతురు శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

అధిక ధరలకు అమ్మకం

- డిసిఎ దాడుల్లో పట్టివేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నిర్దేశించిన ధర కన్నా ఎక్కువ ధరకు అమ్ముతున్న మందులను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్ అంబర్‌పేటలోని ఒక మెడికల్ షాప్‌లో దాడి చేసి ఇట్వేజ్-200 క్యాప్సుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనిని పాట్నానగర్‌లోని టాస్క్ ఇంటర్నేషనల్ ప్రయివేట్ లిమిటెడ్ తయారు చేస్తుండగా, చెన్నైలోని స్కినోసియన్ ఫార్మాస్యూటికల్స్ మార్కెటింగ్ చేస్తున్నది. దీనిని ఎంఆర్పీ రూ.299కిగా లేబుల్‌పై ముద్రించి అమ్ముతున్నారు. ఇది డ్రగ్స్ (ప్రైస్ కంట్రోల్) ఆర్డర్, 2013ను ఉల్లంఘించినట్టని అధికారులు తెలిపారు. ఇట్రాకాన్ జోల్ క్యాప్సుల్స్ 200 ఎంజీని ఒక్కో క్యాప్సుల్‌ను రూ.22.12 చొప్పున 10 క్యాప్సుల్స్ ను రూ.221.2కు అమ్మాలని కేంద్ర ప్రభుత్వం సీలింగ్ విధించింది. దీనికి జిఎస్‌టి 12 శాతం కలుపుకున్నా రూ.247.74కు మించకుండా అమ్మాల్సి ఉంటుంది. అయితే 10 క్యాప్సుల్స్‌ను రూ.51.25 అధికంగా కలిపి అమ్ముతున్నారు. దీంతో అధికారులు మందులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పింఛను పెంచాలి

- నేడు కలెక్టరేట్ల ముందు ధర్నాలు : ఎన్‌పిఆర్‌డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వికలాంగుల పింఛన్ రూ. ఆరు వేలకు పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అడివయ్య ఒక ప్రకనట విడుదల చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయటంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్న నేపథ్యంలో నేడు అన్ని కలెక్టరేట్ల ముందు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ వికలాంగులకు పింఛన్ పెంపుతో పాటు అనేక హామీలను ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకొచ్చి 11 నెలలైనా వారికిచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల ముందు ధర్నాలు నిర్వహించామని, అయినా హామీలులో సర్కారులో చలనం రానందున ధర్నాలు చేయబోతున్నామని తెలిపారు.

ఫ్యామిలీ కార్డుతో 'మెడికోవర్' ఆరోగ్య భరోసా

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"12 ఏళ్ల క్రితం నాకు హార్ట్ ఎటాక్ వచ్చి కుప్పకూలితే కరీంనగర్ లో ఒక ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆ ఆస్పత్రి డాక్టర్ నేను బతకడం కష్టమని చెప్పారు. కానీ ఇక్కడున్న డాక్టర్ శరత్ నాకు ప్రాణం పోశారు. మళ్లీ పునర్జన్మ ఇచ్చారు."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఆదివారం హైదరాబాద్ లోని సైబర్ గేట్ వద్దనున్న మెడికోవర్ ఆసుపత్రిలో నూతనంగా ప్రవేశపెట్టిన 'మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డు'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ, "యూరప్ లో పాపులర్ ఆసుపత్రి మెడికోవర్. నాకు మెడికోవర్ ఆసుపత్రి డాక్టర్ శరత్ రెడ్డితో సన్నిహిత సంబంధముంది. నేను ఆయన పేషెంట్ నే. ఈ రోజు మీ ముందు నేను మాట్లాడుతున్నానంటే దానికి కారణం డాక్టర్ శరత్, డాక్టర్ సాహు కారణం. 2012లో కరీంనగర్‌లో ర్యాలీ చేస్తుంటే హార్ట్ స్ట్రోక్ వచ్చింది. ఆస్పత్రికి తీసుకొస్తే మీ అబ్బాయి బతకడం కష్టం, ఇంటికి తీసుకెళ్లండని డాక్టర్లు మా అమ్మకు

చెప్పారు. అప్పుడు మా సిస్టర్ డాక్టర్ శరత్ కు ఫోన్ చేసి విషయం చెప్పింది. వెంటనే ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాహుతో మాట్లాడారు. 3, 4 గంటలపాటు కష్టపడి నన్ను బతికించారు. ఇది నాకు పునర్జన్మ. మెడికోవర్ ఆస్పత్రి వైద్యుల సేవల భేష్ " అన్నారు. దురదృష్టం ఏమిటంటే, చాలా ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఎందుకంటే ఆసుపత్రి బిల్లులు భరించలేనంతగా ఉన్నాయి. తొలుత ఆసుపత్రిలో చేరినప్పుడు ట్రీట్ మెంట్‌కు ఎంత ఖర్చయితదని చెబుతారో... డిశ్చార్జ్ అయ్యే నాటికి అంతకు ఐదారు రెట్లు ఎక్కువ వసూలు చేస్తున్నారని అన్నారు. ఆస్పత్రులంటే భయపడే పరిస్థితి ఉన్న ఈరోజుల్లో భయం వద్దు... ఆస్పత్రి అంటే భరోసా కల్పించేలా 'మెడికోవర్డ్ ఫ్యామిలీ కార్డు'ను మెడికోవర్ ఆసుపత్రి యాజమాన్యం ప్రవేశపెట్టడం గొప్ప విషయమని చెప్పారు.